శ్రీ ర

శ్రీ[illegible]

లక్షణాపరిణయము.

(మహార్ణవమిపద్యములు.)

మ॥ రా॥ రా॥ శ్రీ॥ [illegible] నరసిం
హ్వాంగారిచే రచియింపబడినది.

బ్ర॥ శ్రీ॥ వారణాశి సీతారామశాస్త్రుల
గారిచే [illegible]బడి,

[illegible]

[illegible]

[illegible] 3 . .

1915



శ్రీమత్పరదేవతాయైనమః.

లక్ష్మణా పరిణయము.

1 శ్రీరంజకుమారుని మనమందున యానందముతోదలచి
పార్వతీనందను ప్రార్థించి।
శారదవాణిని శ్లాఘించి।
పూర్వపూర్వులకవిసత్తములను ప్ర
తెల్పెదనవాక సత్కథను।

2 మానవులనగుటకు సాటియనందగు మద్రదేశమునకు।
అర్థంబర్థుల కిచ్చుటకు।
శ్రద్ధతోవారిం బ్రార్థించుటకు
బృహస్పతుడను ధీనవృతాశ్రుడు బహుబుద్ధితో రా
మునులను గౌరవించుచుండె మంగళ

3 మరువిరుశరములకందుకమనదగుమగువనుపెండ్లాడి
మరిమునిజనంబులు గొనియాడ
మక్కువమీరగ కొనుండె
ధర్మదేవత నాల్గుపదంబుల దనరారుచునుండ
సుఖులాహాహా యనుచుండె

4 పున్నమచందురు బోలుమోముగల పుత్రినిగాగనగ
సుగుణంబుల గనియనగ
చెలులకు చేరిబంతియనగ
లక్షణముమురగ బిల్వనాగిరి లక్షణాఖ్యయనగ
ముదమున ముద్దులకెరిడగ

6 బాలచంద్రుని పగిదిగవపుసా బాలవృద్ధినొంది
ఆటలునాడగ శ్రమచెంద
తోటియబాలల గుమిచెంది
బొమ్మలపెండిలి జేయుచునియ్యరుపాలుపుగ కొనుండె
సుదతులుకదు వంతనముము చెందగ

6 చలిదియన్నములు శాకపాకములు చక్కగా జేయుచును
చెలులమగల జెంగటబిలుచుచును
పలువురుశుశ్రూషణ సేయుచును
అలరుచునుయ్యాలలూగుచు పాడుచునాటలనాడుచును
చిత్రపు పలుకులు బలుకుచును
7 ఇత్తెరగున జేయుచునుండగ నింతికి కొంతకాలమునకు
యవ్వన మంకురింపలేవకు
వింతగదోచెను మనమునకు
తగినవరుడు లేడనిమనమునతిహాగమానొందుచును
దాదికి చెప్పగ దాచుటను
8 గనివిని మనమున గాఢలగుచు తనగృహమున కేతెంచి
పత్నిని పొంతకు రాబిలచి
పొందుగ తానిదియెరిగించి
ముదితరోమమునసుద్దులపుత్రికిముదముతోపెండిలిని
సేయగమనమున నెంచితిని

9 అనుచును దెల్పియు సంశయించుచును యాత్మలోననిట్లు
పలికెను పతితోఁ దానిట్లు
తనసంశయ మంగన వినునట్లు
ఇక్ష్వాకువంశ్యకు పెండిలిచేయగ నివ్వానికిచ్చెదము
నీవెరిగినమను విడియుముము

10 అనిబహువిధములఁగ తపాతపానొందెదు యువనీశుండొకడు
నలుమొగముల దొరకొమును
ఎరుగనివిధముగ నృపుకడకు
వచ్చుటగనియెదురేగియు రాజావచ్చెను మునివరుకు
భక్తితోఁ మ్రొక్కియు పదములకు

11 అర్ఘ్యపాద్యవిధు లమరగదీర్చియు నాసీనునిజేసి
తనమదివంకటములుగాసి
పోవగసంయమీంద్రుడాని
దోసిలినొగ్గియు వినుతిసేయగా దొడగను నృపవరుడు
నాదగునుతకును దగువరుడు

12 ఎచ్చటనుండునో తెల్పుమటంచును ముచ్చటగాబలుక
విని మునిశీల నృపుడావెనుక
రాజకొనిట్లని గాబలుక
దొడ్డగనురాజతి సంతసమొందగ గోరముగానతడు
ద్వారకపురి చేరెనపుడు

13 నరుణునినగరముగాదది దలుపగవానుకిపురమైన
నరిరాదమరపురంబైన
నన్నగయాత్మునిపురమైన
నాకగరావని దలుచుచు మదిలోనంశయమొందకను
దెల్పెడవినువును జెందకను

14 ఆన్నగరంబున నున్నవాడయా పన్నరక్షకుండు
శ్రీవిష్ణుండగు కృష్ణుండు
చక్రము చేగల వీరుండు
చక్రధరనంబును జెప్పగశక్యము శ్యాములదేవుండు
ఈతడనీపుత్రికి నాధుండు

15 పారుసజూహరి భూములకును నే నరిగెదననుదినము
శేదిక నే జూడనిజగము
అచ్చోటిపురుషుల సుందరము
గాంచిరిపీనికిప్రతియగు వానినిగానను నిజముగను
గూర్చ్చము వానికి పుత్రికను
16 అనియిప్పాధముగ దెల్పయూనలకృష్ణుపిపటమిదియు
మునునిదలిచ్చె మనాకనియు
దెల్పుచుజనియెనుగనుమనియు
అంతటభూమీకాంతుడగనిగనయాన్నిజగనుమనియు
మరనూనియిచ్చిన పటమనియు
17 అనవినిగనిమూర్ఛిలితేచియుతవకరంముకపోలమాన
నునిచియు నిప్పాధిమదిలోన
వగచుచునుండెను గదిలోన
ఇట్టిరూపగుణగణ్యుడు నాకెక నెట్టుల దొరుకొను
చూడగనితనికి సరిగాను

18 అఖిలసంపదలకుగనియైనజెల్లినయలవై దక్షికిని
గెలుపగభల్లుకపుత్రికిని
ఎన్నగనాగ్నజితికిని
మదమెగడాళిందకన్యసుజాపగమగనికితోడైన
మరితనముద్దులసతియైన
19 సత్యభామమొదలైనసతిజనసమ్మతమైయ్యుండి
ఈచెలులకుచెంగటతానుండి
నచ్చునెనా వైభ్రమమునుండి
నక్కకునాకముకెక్కడనముసుగుమిక్కిలివగచెదను
నేనాకముక్కవ తోడుతను
20 అనియివ్విధముగమనమును హరిపై నమరగగదియించి
నీరాహారము వర్జించి
చెలులకుజెప్పగలజ్జించి
ఎవ్వరితోడను బలుకకపాన్పును వేసుకపవళించి
యుండినమగువను తాగాంచి

21 ఇట్లనిపలికెను మంజులభాషిణి యింతిరో యిదివినుము
నీప్రియమగు దాసినినను గనుము
చెప్పుమునీడగు సంశయము
బావగజూచెద బాలరో వినుమిక బాగుగనీదినము
దీర్పగదలచితి నీఋణము

22 అనవినిమిక్కిలి నేఃరుచులైనయాల్న గతింజైన
రహాస్యము జెప్పుటే సరియాన
జెప్పకదాచిన నేమైన
ఫలితములేదని పరికించి యుమ్మృదువాక్కుల వెలఁదికిని
జెప్పగదలచెను దాదికిని

28 ముదితరోనుం మునిమురహరిచరితము ముదమున దెల్ప
శ్రీహరిరూపవు ప్రతిమయును గను
ఇవ్వగజూచిన దాదిగను
వలపును నిలుపగజాలక నేనిటు వగపును జెందుచును
యుంటినినీతో బలుకగను

24 మగువరొ సివిపుకరిగియు నావగుమాతాపితరులకు
ఈపరిణిని దెల్పుము నాకొరకు
కష్టమునొందలి విదినరకు
ఎరిగినవిధ మును నెరుగగ జేసియు వెరువకనికతునకు
ఇట్లని తెల్పుము హరికొరకు
25 ప్రాణము లైదును వద లెదనంచును ప్రతినను బట్టియును
యున్నదినూలొబలుకను
అనుచును జెల్పుమునివికను
అనగను లేచియు వంతము దెల్పుటకననీతువికడకు
వచ్చియు మ్రొక్కెను పదములకు
26 జరిగిన తెరగును నెరుగగను శివినజనపతి తానపుడు
అదరుచు లేచెను విరియపుడు
పిలువగనంవపురోహితుడు
వచ్చిననృపవరు డచ్చొగజూచియు జెచ్చెరగానవుడు
జెప్పెను జరిగిన విధమంతయు

27 ఇందుకు తెరవును పొందుగ దెల్పెదముందుగ నీవినను
కట్టుముఖేచరయంత్రమును
స్వయంవరమునకై నిశ్చమున
వచ్చెదరఖిలోర్వీపతులును ముచ్చటగానిటకు
యంత్రమునూదెగగొట్టుటకు

28 ఇట్టియంత్రము గొట్టుటకును నిక్కట్టిగ నెవ్వనికి
సాధ్యముగాదిక నీసుతకు
కోరినవరగుడాకృష్ణునికి
అలతృణప్రాయంబవనీశ్వరగ వినుమదరిక నీకేలా
మేలునుజెందెదవిక చాలా

29 యుక్తియుక్తముగయున్నదటంచును యుర్వీపతికంత
సంతసమొందగమదిచింత
దీరగభటులను బంపెంత
యుండినవారలకివ్విధిదెల్పగ వెడలియావారంత
చాటగనరిగిరిజగమంత

30 కొట్టుమీనపుయంత్రము జూడగ మింటికేవం కొనుగ
భూపతులందరు జేరంగ
చాటగబనిపిరి నిక్కముగ
వినుడీకవగ పూను జెందకమ్మగ్గొ రును చును దెలుపంగ
వినవూవేడుక చెలిగాడుగ

31 జనకుడుబూనిన తెరవునుగముగాని తనవేడుకవనమునకు
జనుటకుఁ దోచను మనమునకు
పోవగనెంచను తానటకు
ఎవ్వరినైనను తోడుగ జేరక యానవనాంగి మాటుకు
చనిగొనువన విహారముకు

32 అత్తరుణీచిత్తము శ్రీహరిబొత్తుగ హరియింప
గూర్చొనిమదిలో చింతింప
సాగెనునివ్విధి యూహింప
జలజాక్షుండిటు వచ్చునా లేదా కొజలచరయంత్రమును
గొట్టినను చేపట్టగను

33 అంతవైదర్భియుమున్ను నిల్లుతాహరిని మనంబునను
కోరిబనిపెను భూసురుని
నేనిపుణావిధ జేయగను
ఎవ్వసబనుపుదు సవ్విధిజరుపగ నెవ్వరునోపరుగ
జనుచూపరిపరి విఘములుగ

34 శంకనొందుచును పంకజముఖనా వంకకు జేరియును
పెంపుడుశుకమును గాంచియును
ద్వారకపురముకు బంపగను
చెంతెను జేరగ బిలచియు కీరమచింతెను దీర్చగదే
నావగపును బాపగ జూడగదే

35 అనగనుకీరము హర్షమునొందియు నతిపనువీక్షించి
పలుకగదొడగెను నెనరుంచి
అమ్మరోవినుమిక నానుంచి
కాదగుయత్నంబున్నను జేయుదు కనికరమునుబెంచి
నీయానాశిగముక ధరియించి

36 లక్ష్యములేనపై యుంచిసదని యాలక్షణతోనపుడు
మనోవ్యసనము బోనపుడు
అంతయు జెప్పియు నీవిపుడు
శ్రీహరిహృదయం బెరిగియునాదగు చిత్తముదెల్పుడు
నచ్చుటకును ద్వారక జనుమిపుడు
37 శుకమాసీవిక వేవేగ మెజనియా శుకవినుతునిజాడ
తెలియగబల్కుము నాతోడ
నేదిగులంతయు విడనాడ
పామ్నాలెమ్మికరమ్నా యిటకురయమ్ముగ నాతోడ
వింతలుజూచుచు నీవాడ
38 మాధవుపల్కులు మధురంబనుచునుమదిలోనామాట
మరుపుజెందియు నచ్చోట
నుండుటకూడదు యీపూట
జనుమనిపనుపగ చనియెను కీరముజలజాక్షునికడకు
యీసందేశము జెప్పుటకు

39 ఇక నేగియు రాదాయెను నాకనుతుపురమునకు
చేరను లేదో కానటకు
పోవుదు మార్గము దప్పుటకు
పోవుచునుండగనో గాకను రెండగుదినములుగ నచుటకు
పను లేమున్నవి యుండుటకు

40 పాదద్వయమును గట్టిన బంగరుటందెలు మ్రోయుచును
కరవేగంబున వచ్చియును
పిల్లనకరమున వ్రాలగను
కరమున నవ్వడు కరమున దువ్వుచు శిరమును మూర్కొనుచు
మరి వెవుముద్దులు కాగొనుచు

41 ద్వారకనగరము కేగి తిరిగియు దనుజహారుండైన
యాదవకులనిధి శశియైన
వెక్కామదకుల హితుండైన
సుందరగాత్రుండగు గోవిందుని యొందులగాంచితివి
వానితో నేమని నుడివితివి

42 అనగమునీనం బలిపనుగాంచియా అప్పుడోయిదివినుము
జనితనిద్వారక పట్టణము
జూచితికృష్ణుని మందిరము
అచ్చటనుండెడు పతివలవదలియునరిగను వనమునకు
పోయితి వెంబడి నేనటకు

43 వనమునకుజనితనమనమున యేదో వదలకయోచింప
సాగినవిధమున గనుపింప
జూచితినాతో భాషింప
దలచియువానికి చెంతజేరియు దడపునొందకను
నడిచెను నిర్విధినడుగగను

44 ఎవ్వారిదానవు యేలికయెవ్వరె యెందులకిచ్చటకు
పోవగనెంచియు నీవిటకు
వచ్చినదానవు చెంగటకు
అడిగినవవుడు నుడుగక దెల్పితి యడిగినవిధమంత
వినియిది తెల్పెను తానంత

45 కలహాభోజనుడు కడుముదమున తనకడకరుదెంచెనట
ఇచ్చట కెరగంతయు దెల్పెనట
నీరూపము చే లిఖియించియట
మీదనుపటమును వైచియునప్పుడు మిన్నకనరిగెనట
తదుపరి కాపటమును గాంచెనట

46 అప్పటినుండియు రెప్పలువాల్పగ తప్పకతన కెదుట
నిలిచినవిధమున నుండునట
నీపై మోహము నిల్చెనట
నినుగానిపోవుట కెవ్విధి దోవక వనమున కరిగెనట
గనుగానినను వికులోదలెనట

47 ఎన్నిపనులున్నను మానియుత్కన్నన నిటకరుగునట
మత్స్యపుయంత్రము గూల్చునట
గట్టిగనిను చేపట్టునట
రాజవీరహృదయంబులు భేదిలరయముగబోవునట
నిక్కమునాతో బల్కెనట

48 అంతట కృష్ణుండాకృతి శోవలనరిగియు గృహామానవకు
మద్రభూమికి దానరుగుటకు
వాడోరుగ గనకొండుటకు
మురియులభోలిన మునగాంద్రమను గాని మొట్టెను మోదు
వై నంబమ్యాను శానటకు టకు

49 అంగవంగనేపాళాంధ్ర కళింగధరావతులు
గౌళాకేరళశోవలులు
సాళ్వమాళవ రాసుతులు
మొదలాగాగలమహీపతులందరు మోపిదులై యుండి
యాత్రింబడువిధి గావక నిలుచుండి

50 యుండినవారల వెనుకకు ద్రోయుచు మదద్భంశముతో దంత
యంత్రము దాపుకు జేరియును మ
సింహనాదము సేయుచును
వెటవెటదంటంబులు గీటుచు లటుకువ యంత్రము
వసుధమురూలగ సేయుగను

51 అంతటనదిగిని దేవదుందుభులు అంబరముననిలచి
సుమవర్షంబులు గురిపించి
సున్వరగానము నెగడించి
జయజయధ్వనులు చెలంగగనవ్వనుజయ భేరులుమ్రోగ
కృష్ణుడు సంతసమునుదూగ

52 పల్లవపాణియు నంగుళీకమున పుష్పమాలదాల్చి
చెలులనువెంబడి రాబిలచి
భూపతులందరి తాగడచి
శంఖచక్రగద శార్ఙ్గధరునిమృదు కంఠమునను వైచి
యుండినజనుగువను తాగాంచి

53 కరమునకరంబున గట్టిగబట్టియు తనకనకపురధమందు
కూర్చొనబెట్టెను తనముందు
వుందూటలను మనవిందు
అనుచునున్వాదనములరుచుద్రిప్పియునరుదెంచుచు తాను
శంఖధ్వానము చేయగను

64 కాండమధ్యమున తగగులకాతిని కోదండములనుబట్టి
భూపాలులందరు గుమిగట్టి
సామొదుకృష్ణునినిలబెట్టి
శరవర్షంబులు బరువగనచ్చెదు శరములనదలించి
వైరియుగ్రపులను నెదిరించి

65 శిరములుకరములురంబులు శరముల ద్రుంపుచును
గజతండంబుల గూల్చుచును
హాత మొనరింపుచు హయములను
రథములనురుమాడగ మిగిలిన రానుతులందరును
అదరుచుమారక నిలువగను

66 కాంతను చేకొని పోవుచునూ జయకాంతనుగాని తాను
రత్నదీపిత ద్వారకను
నగరవారులు మెచ్చగను
బంధుమిత్రకళత్రాదులుగల వైభవమునకుసాధ్చి
సుఖమునమండిరి యటనుంచి

57 ఈకథజదివిన వ్రాసినజనముల కిలనుప్పలపాటి
పురవాసుఁడు వేలువుమేటి
భక్తులకామక ప్రోచేటి
విష్ణుండగు శ్రీకృష్ణుం డెప్పుడష్టైశ్వర్యంబులును
యొసగును నాయుర్వృద్ధియును

గద్య॥ ఇదిశ్రీమత్కాశ్యపస గోత్రపవిత్ర మతుకుమల్లివం
శపయఃపారావార రాకాసుధాకరుండును రామయా
మాత్య పౌత్రుండును, సుబ్బరామాభిధాన ద్వితీయ
పుత్రుండును ఆర్యమ్మదు చరణ కమలసేవా దు
రంధరుండునుమణన సేవ్యుండునగు నృసిం
హ కవి విరచితంబైన లక్షణా పరిణ
యము మహార్ణవము పద్యములు
సంపూర్ణము.

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

10452